- 89 స్థానాలకు రేపు రెండో విడత పోలింగ్
- రాయ్‌బరేలీ నుంచి వరుణ్ గాంధీ పోటీ?
- 25 వేల కోట్ల స్కాంలో సునేత్ర పవార్‌కు క్లీన్‌చిట్
- అండర్‌వేర్ల దహనంతో కాంగ్రెస్‌పై నిరసన
- నా అంత్యక్రియలకైనా రండి: మల్లికార్జున ఖర్గే

..లోపలి పేజీల్లో


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA




## జేఈఈ మెయిన్‌లో మన విద్యార్థుల సత్తా

దేశవ్యాప్తంగా 56 మందికి 100 పర్సంటైల్

వీరిలో 15 మంది తెలంగాణ విద్యార్థులే

› 14


గురువారం THURSDAY 25.4.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 301 ‖ వెల (Price) రూ.6.50


పాడ్యమి

గురువారం, సూర్యోదయం: 5-53, సూర్యాస్తమయం: 6-35. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత ఋతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి ఉదయం 6-46 వరకు, తదుపరి విదియ. నక్షత్రం: విశాఖ రాత్రి 2-23 వరకు. వర్జ్యం: ఉదయం 6-41 నుంచి ఉదయం 8-24 వరకు. రాహుకాలం: పగలు 1-48 నుంచి పగలు 3-22 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-06 నుంచి ఉదయం 10-57 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-10 నుంచి సాయంత్రం 4-00 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-57 నుంచి సాయంత్రం 6-40 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


- బహిరంగ సభ కాదు.. కేసీఆర్ రోడ్‌షో





మిర్యాలగూడలో బుధవారం బీఆర్‌ఎస్ నిర్వహించిన రోడ్‌షోకు హాజరైన అశేష జనవాహిని; అభివాదం చేస్తున్న పార్టీ అధినేత కేసీఆర్, నల్లగొండ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

# రహదారి.. రణభేరి

జైళ్లకు కేసీఆర్ భయపడతడా?

భయపడితే తెలంగాణ రాష్ట్రం సిద్ధించేదా?

కరెంటు, నీళ్లు ఎందుకొస్తలేవు?..

తులం బంగారం కాదు, ఇనుము కూడా ఇయ్యరు

మిర్యాలగూడ, సూర్యాపేట రోడ్ షోలలో కేసీఆర్

తెలంగాణ శత్రువు కాంగ్రెస్.. బీఆర్‌ఎస్‌ను గెలిపించండి దాని మెడలు వంచి దారికితెస్త

నాడు ఆంధ్రలో కలిపి గోసపెట్టింది.. ఇప్పుడు అడ్డగోలు హామీలతో గద్దెనెక్కింది

సాగర్‌ను కేంద్రానికి అప్పగించిన దద్దమ్మలు.. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడ్తనంటరా?

టెయిల్‌పాండ్ నీటిని ఏపీ ఎత్తుకెళ్తే నీళ్ల మంత్రి ఉత్తమ్‌కుమార్ యాడ పండుకున్నడు?

నన్ను తిడితే ఫర్వాలేదు. నా ప్రజలు బాధపడితే నా ప్రాణం పోయినా సరే నేను నిద్రపోను. వాళ్లను వదిలిపెట్టను. చచ్చిపోయినా ఫర్వాలేదు. నా తెలంగాణ బిడ్డలకు, ప్రజలకు, నా కండ్లముందే మీరు ఘోరాలు చేస్తమంటే చూసుకుంట కూర్చుండే ప్రశ్నే లేదు. ఎంతవరకైనా తెగిస్తా.

› 2

న్యాయం జరగాలంటే ప్రజల పక్షాన కొట్లాడే పంచాయితీ పెద్ద కావాలి. ఆ పంచాయితీ పెద్ద కేసీఆరే. మళ్లీ మన రాజ్యమే వస్తుంది, ఎవరూ ఆపలేరు. అందులో ఎటువంటి అనుమానం లేదు. మనం కలలుగన్న బంగారు తెలంగాణ అయ్యేవరకు అద్భుతంగా పోరాడుతూ ముందుకు సాగాలి. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు బలమిస్తే అది తెలంగాణ ప్రజల బలమవుతుంది. అప్పుడు ఈ ప్రభుత్వం మెడలు వంచగలుగుతం.

-రోడ్ షోలలో కేసీఆర్

నేను వస్తుంటే కొందరు రైతులు నా బస్సును కొనుగోలు కేంద్రం వద్ద ఆపి గోడు వెళ్లబోసుకున్నరు. 'సార్ ధాన్యం తెచ్చి 20 రోజులైంది. ధాన్యం ఎత్తడం లేదు, ధాన్యం కొనడం లేద'ని ఆవేదన వ్యక్తం చేసిండ్రు. 'బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ రైతుల వడ్లు కొనబోమని మొండికేస్తే నాతో సహా తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు అందరం పోయి ఢిల్లీలో ధర్నా చేసి నరేంద్రమోదీ మెడలు వంచి మా తెలంగాణ రైతులు ధాన్యం పండిస్తున్నరు, మీరు కచ్చితంగా కొనాల్సిందేనని చెప్పి వడ్లు కొనేటట్లు చేసినం'

-రోడ్ షోలలో కేసీఆర్

# ప్రమాణం చేద్దాం రా



రేపు పదింటికి ఇద్దరం గన్‌పార్క్‌కు పోదాం

అమరవీరుల స్తూపం సాక్షిగా ఒట్టేసుకుందాం

ఆగస్టు 15లోగా హామీలు అమలు చెయ్యకుంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తవా?

అమలైతే నేను ఎమ్మెల్యే పదవి వదులుకుంటా

తర్వాత వచ్చే ఉప ఎన్నికల్లోనూ పోటీ చెయ్యను

రేవంత్‌రెడ్డికి సూటిగా హరీశ్‌రావు సవాల్

ఖమ్మం, ఏప్రిల్ 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/సంగారెడ్డి ఏప్రిల్ (నమస్తే తెలంగాణ) : నీ సవాల్ నేను స్వీకరిస్తున్న.. రైతులకు రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు, 13హామీలను ఆగస్టు 15లోగా అమలు చెయ్యకుంటే సీఎం పదవికి రాజీనామా చేస్తవా? నువ్వు అమలు చేస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్త.. ఉప ఎన్నికల్లో కూడా పోటీ చెయ్య. డొంక తిరుగుడు వద్దు.. దమ్ముంటే శుక్రవారం ఉదయం 10గంటలకు గన్‌పార్కులో అమరుల స్తూపం కాడికి రా.. అమరవీరుల సాక్షిగా ఇద్దరం ప్రమాణం చేద్దాం' అని సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సవాల్ విసిరారు. బుధవారం సంగారెడ్డి జిల్లాలో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ నామినేషన్ కార్యక్రమం, ఖమ్మంలో నిర్వహించిన పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న హరీశ్, ఆయాచోట్ల మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి


› 7వ పేజీలో

## ఓటమి భయం..రేవంత్‌కు కలవరం!

› 7

## రాజీనామా పత్రం జేబులో పెట్టుకో

- పంద్రాగస్టులోపు రుణమాఫీ అమలు చేస్తా
- రేవంత్ ప్రకటన.. ఇతర హామీల ఊసులేదు
- అమలుచేయకుంటే ఏంటన్నదానిపై మౌనం!
- కాళేశ్వరం వద్దకు రావాలని కేసీఆర్‌కు సవాల్
- నిపుణుల ముందు ప్రాజెక్టుపై చర్చిద్దామని పిలుపు



వరంగల్, ఏప్రిల్ 24(నమస్తే తెలంగాణ ప్రతినిధి): రైతు రుణమాఫీ, ఇతర హామీల అమలు అంశంపై మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విసిరిన సవాలుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సగమే స్పందించారు. తనకు హరీశ్‌రావు విసిరిన సవాల్‌ను పూర్తిగా స్వీకరిస్తున్నట్టు ప్రకటించే సాహసం చేయలేకపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15 లోపు హామీలు అమలు చేస్తే, తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, ఉప ఎన్నికల్లోనూ పోటీ చేయబోనని, హామీలు అమలు చేయకపోతే సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయడానికి సిద్ధమా? అని

› 7వ పేజీలో


## రేవంత్.. తీరు మార్చుకో

లేదంటే కాంగ్రెస్ మనుగడ కష్టం

సమన్వయంలో సీఎం విఫలం

అధిష్ఠానం పట్టించుకోకుంటే కొత్త రాజకీయ పార్టీ పెడతా : సర్వే హెచ్చరిక

› 7






# కరెంటు కోతలు లేనే లేవు

బీఆర్‌ఎస్ హయాంలో విద్యుత్తు ఉత్పత్తి పెరగలేదు: ఉత్తమ్‌కుమార్

బీఆర్‌ఎస్‌కు రెండు సీట్లు వస్తే రాజీనామా చేస్తా: కోమటిరెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 24 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో విద్యుత్తు కోతలు లేవని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టంచేశారు. బుధవారం ఆయన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. బీఆర్‌ఎస్‌కు ఉన్న 39 మంది ఎమ్మెల్యేల్లో 25 మంది కాంగ్రెస్‌లోకి వస్తున్నారని చెప్పారు. బీఆర్‌ఎస్ హయాంలో విద్యుదుత్పత్తిని 7 వేల మెగావాట్ల

› 10వ పేజీలో

# మన ఆస్తిలో సగం సర్కారుకు!



అమెరికా తరహాలో వారసత్వ పన్ను విధింపు!

పిల్లలకు దక్కేది 45శాతమే.. మిగతాది సర్కారుకు

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో సంపద పంపిణీ హామీ

ఇది న్యాయమేనన్న కాంగ్రెస్ మేధావి పిట్రోడా

అధికారాన్నిస్తే, దేశమంతటా ఆర్థిక సర్వే చేపడుతాం.ప్రజల ఆస్తుల్ని లెక్కగడతాం. సమన్యాయం పాటిస్తాం.

- మొన్నటి ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్

అమెరికాలో ఉన్నట్టే దేశంలో వారసత్వ పన్ను ఉండాలి. మరణించిన వారి ఆస్తుల్లో మెజారిటీ వాటాను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పంపిణీ చేయాలి.

- తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, దేశ ప్రజల సొత్తును స్వాధీనం చేసుకొంటుందా? కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు ఇవే అనుమానాలను కలిగిస్తున్నాయి.

అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా 'ఆర్థిక సర్వే' చేసి ప్రజల ఆస్తులను లెక్కగడతామంటూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించడం రాజకీయ దుమారాన్ని రేపుతున్న సమయంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, గాంధీల కుటుంబానికి అత్యంత సన్నిహితుడు శ్యామ్ పిట్రోడా సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా తరహాలో దేశంలో వారసత్వ పన్ను ఉండాలని, మరణించిన వారి ఆస్తుల్లో మెజారిటీ వాటాను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పంపిణీ చేయాలని కొత్త ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చారు.

› 12